

PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

**విలేకరులు కావలెను.**

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా సంపుటి : 01 సంచిక: 33 శనివారం 9, మే 2026 పేజీలు : 08 వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఏది నిజం...?

# అన్నీ అబద్దాలేనా...?

- "అన్నమాచార్య"లో లా కోర్సు మూడు ముక్కలాటేనా?
- బీసీఐ, అఫిలియేషన్, కౌన్సిలింగ్‌లో సంచలన విరుద్ధతలు
- లాసెట్ కౌన్సిలింగ్ వేళ క్లారిటీ అవసరం లేదా?
- రేపు ఈ డిగ్రీలు చెల్లవంటే బాధ్యత ఎవరిది?

ఏపీ బ్యూరో (ప్రజాసీమ): కడప జిల్లాలోని అన్నమాచార్య యూనివర్సిటీ నిర్వహిస్తున్న లా కాలేజీ వివాదం ఇప్పుడు మరింత తీవ్రమవుతోంది. మొదట "బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) అనుమతి ఉందా లేదా?" అన్న ఒక్క ప్రశ్నతో మొదలైన ఈ వ్యవహారం, ఇప్పుడు "ఎవరు నిజం చెబుతున్నారు?.. అసలు ఏ పత్రం నిజం?" అన్న దశకు చేరుకుంది. అధికారికంగా బయటకు వస్తున్న పత్రాలు, జాబితాలు, లేఖలు ఒక్కోటి ఒక్కో కథ చెబుతుండటంతో న్యాయవర్గాలు, విద్యార్థులు, విద్యా నిపుణుల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వివాదం మరింత ప్రాధాన్యత సంతరించుకోవడానికి కారణం ప్రస్తుత లాసెట్ అడ్మిషన్ ప్రక్రియ. వేలాది మంది విద్యార్థులు లా సీట్ల కోసం కౌన్సిలింగ్ దశలో ఉన్న సమయంలో, ఒక కాలేజీ చట్టబద్ధతపైనే సందేహాలు తలెత్తడం ఇప్పుడు విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. "ఇప్పుడు అడ్మిషన్ తీసుకుని, తర్వాత బీసీఐ గుర్తింపు లేదని తేలితే మా భవిష్యత్తు ఏమవుతుంది?" అన్న ప్రశ్న అనేక కుటుంబాల్లో వినిపిస్తోంది. ముఖ్యంగా లా విద్యలో బీసీఐ అనుమతి అత్యంత కీలకమైన అంశం కావడంతో ఈ వివాదం సాధారణ పరిపాలనా సమస్య కాదని నిపుణులు చెబుతున్నారు.

**ఒక కోర్సుకు రెండు ప్రాతినిధ్యాలు**

--------------------------------------------

ఇప్పటికే వెలుగులోకి వచ్చిన వివరాల ప్రకారం, 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన బీసీఐ అనుమతి జాబితాలో అన్నమాచార్య లా కాలేజీ కోర్సుకు "కృష్ణా యూనివర్సిటీ అఫిలియేషన్" చూపించారు. అయితే అదే సమయంలో తాజాగా బయటకు వచ్చిన మరో బీసీఐ లేఖలో మాత్రం అఫిలియేషన్ ప్రస్తావనే లేకుండా, నేరుగా "స్కూల్ ఆఫ్ లా -- అన్నమాచార్య యూనివర్సిటీ" పేరిట కోర్సుకు అనుమతి ఉన్నట్లు చూపించడం ఇప్పుడు కొత్త వివాదానికి దారి తీసింది. ఒకే కోర్సుకు రెండు రకాల ప్రాతినిధ్యాలు ఎలా వచ్చాయన్న ప్రశ్న ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.

**ఆ పత్రం ఒరిజినలేనా?**

------------------------------

ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా మారింది బీసీఐ పేరిట ప్రచారంలోకి వచ్చిన ఒక లేఖ. ఎందుకంటే ఆ లేఖలో కనిపిస్తున్న పదజాలం, సంస్థల పేర్లు, అధికార పరిధుల ప్రస్తావన అనేక

2 లో

# అట్టడుగున అటవీశాఖ

- సీఎం చంద్రబాబు గ్రేడింగ్‌లో చివరి స్థానంలో అటవీశాఖ
- పర్యావరణ ప్రేమికుడి చేతిలోనే పతనావస్థ!

ఏపీ బ్యూరో(ప్రజాసీమ): అటవీ సంపదలో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉన్న ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఇప్పుడు ప్రభుత్వ శాఖల పనితీరు ర్యాంకుల్లో అట్టడుగున నిలవడం రాష్ట్ర పరిపాలనా వర్గాల్లోనే చర్చనీయాంశంగా మారింది. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్‌కల్యాణ్ స్వయంగా కోరి మరీ తీసుకున్న శాఖ ఇదే కావడంతో ఈ విషయం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. పర్యావరణ పరిరక్షణ, అడవుల సంరక్షణ, వన్యప్రాణుల భద్రత, గిరిజన జీవనాధారాల పరిరక్షణ వంటి అత్యంత కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన ఈ శాఖకు ప్రభుత్వం నిర్వహించిన పనితీరు సమీక్షలో వందకు కేవలం 67 మార్కులే రావడం వెనుక పరిపాలనా వైఫల్యాల పొడవైన జాబితానే ఉందన్న అభిప్రాయం అధికార వర్గాల్లో వినిపిస్తోంది.

**కలెక్టర్ల సమావేశంలో బయటపడిన అసలు చిత్రం**

జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శాఖల వారీగా పనితీరును అంచనా వేసి గ్రేడ్లు ప్రకటించినట్లు సమాచారం. ప్రభుత్వానికి సంబంధించిన మొత్తం 28 శాఖలకు మార్కులు కేటాయించగా, వాటిలో అటవీశాఖ చివరి స్థానంలో నిలిచినట్లు వెలుగులోకి వచ్చింది. అధికారికంగా పూర్తి వివరాలు విడుదల కాకపోయినా, పరిపాలనా వర్గాల్లో చర్చకు వచ్చిన అంశాల ప్రకారం ఈ గ్రేడింగ్ కేవలం ఫైళ్ల ఆధారంగా కాకుండా ఫీల్డ్ ఔట్‌పుట్, మానిటరింగ్, ప్రజా ప్రభావం, టెక్నాలజీ వినియోగం, అమలు సామర్థ్యం, అవినీతి ఫిర్యాదులు, ఫీల్డ్ విజిట్లు, ఫలితాల ఆధారిత పాలన వంటి అనేక పారామీటర్ల ఆధారంగా జరిగినట్లు తెలుస్తోంది.

**ర్యాంకులు ఎలా ఇచ్చారు?**

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం శాఖల పనితీరును చాలావరకు ఈ కింది అంశాల ఆధారంగా పరిశీలించినట్లు చెబుతున్నారు. ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ, లక్ష్యాలకు అనుగుణంగా సాధించిన ఫలితాలు, ప్రజలకు నేరుగా కనిపించే ఔట్‌పుట్, ఫిర్యాదుల పరిష్కార వేగం, డిజిటల్ మానిటరింగ్ వ్యవస్థ, డేటా అప్‌డేట్ సామర్థ్యం, అవినీతి ఆరోపణల తీవ్రత, జిల్లా స్థాయి అధికారుల చురుకుదనం, కేంద్ర పథకాల అమలు, పర్యావరణ పరిరక్షణలో ప్రత్యక్ష




ఫలితాలు వంటి కీలక అంశాల్లో అటవీశాఖ వెనుకబడినట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో అటవీ విస్తీర్ణం పరిరక్షణ, అక్రమ నరికివేతల నియంత్రణ, సోషల్ ఫారెస్ట్రీ నిర్వహణ, నర్సరీల అభివృద్ధి, వన్యప్రాణి సంరక్షణ, కంపా నిధుల వినియోగం, ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు, ఆకస్మిక తనిఖీలు వంటి విభాగాల్లో కూడా ఆశించిన స్థాయిలో పనితీరు కనిపించలేదన్న అభిప్రాయం ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ ప్రమాణాల ఆధారంగా శాఖల పనితీరును అంచనా వేసినప్పుడు అటవీశాఖ

2 లో

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# నూతన జంటను ఆశీర్వదించిన వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి



తిరుపతి జిల్లా, రైల్వే కోడూరు (ప్రజాసీమ) : కోడూరు పట్టణంలోని విజయ కన్వెన్షన్ నందు గడికోట సుబ్బరాయుడు దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడు మోహన్ సాయి మరియు దీక్షిత ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి. ఈ కార్యక్రమంలో ధనుంజయ నాయుడు, కుకట్ల లక్ష్మీ నారాయణ,సీనియర్ నాయకులు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్,సర్పంచులు చంగల్ రెడ్డి,దార్ల చంద్రశేఖర్, ఆర్వి రమణ , రమణా రెడ్డి, అనంతరాజుపేట షఫీ అనంతరాజుపేట మని , సాయి ,లక్ష్మీపతి, మహమ్మద్, మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏది నిజం?.. అన్నీ అబద్ధాలేనా?

అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్రంలో ఉన్న అధికారిక సంస్థ పేరు "ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్" కాగా, లేఖలో మాత్రం "ఆంధ్రప్రదేశ్ స్టేట్ బార్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్" అనే పదబంధం కనిపించడం పెద్ద చర్చకు దారి తీసింది. రాష్ట్రంలో అలాంటి సంస్థే లేకపోవడంతో ఆ పత్రం ప్రామాణికతపైనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడితో అనుమానాలు ఆగిపోలేదు. ఒకవైపు బీసీఐ జాబితాలో కృష్ణా యూనివర్సిటీ అఫిలియేషన్ చూపించడం, మరోవైపు అదే విషయంపై కృష్ణా యూనివర్సిటీ అభ్యంతరం తెలిపినట్లు వార్తలు రావడం, ఇక తాజాగా బయటకు వచ్చిన లేఖలో మాత్రం అఫిలియేషన్ అంశమే లేకపోవడం మొత్తం వ్యవహారాన్ని మరింత గందరగోళంగా మార్చింది. ఒకే కోర్సుకు సంబంధించి మూడు వేర్వేరు కథనాలు వినిపిస్తుండటంతో "అసలు నిజం ఏది?" అన్న ప్రశ్న ఇప్పుడు మరింత బలంగా వినిపిస్తోంది.

**ఎవరి పాత్ర ఎంతవరకు?**

కౌన్సిలింగ్ వ్యవస్థలోని పాత్రలపైనా ఇప్పుడు ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర లా అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహణ బాధ్యతను శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయానికి అప్పగించినా, కాలేజీల జాబితా, అనుమతులు, సీట్ల వివరాల తుది ధృవీకరణ బాధ్యత మాత్రం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ పరిధిలోనే ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయితే లా కోర్సులకు చట్టబద్ధ అనుమతులు ఇవ్వగల అధికారం మాత్రం దేశవ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకే ఉంటుంది. కానీ ఇప్పుడు వెలుగులోకి వస్తున్న పత్రాల్లో ఈ మూడు సంస్థల పాత్రలు కలగలిసిపోయినట్లు కనిపించడం మరింత అనుమానాలకు దారి తీస్తోంది.

**బీసీఐ అనుమతి పత్రమే కీలకం**

న్యాయవర్గాలు ఇప్పుడు మరో కీలక అంశాన్ని ప్రస్తావిస్తున్నాయి. సాధారణంగా లాసెట్ కౌన్సిలింగ్‌లో ఒక కాలేజీ పేరు కనిపించడం మాత్రమే ఆ కాలేజీకి పూర్తి చట్టబద్ధత ఉన్నట్టు కాదని వారు చెబుతున్నారు. ఎందుకంటే కౌన్సిలింగ్ జాబితాలు పరిపాలనా ప్రక్రియలో భాగం మాత్రమే. కానీ లా కోర్సు చట్టబద్ధతను నిర్ధారించేది మాత్రం బీసీఐ ఆమోద ఉత్తర్వే. అలాంటి కీలక పత్రం ఇప్పటికీ బయటకు రాకపోవడం వల్లే అనుమానాలు తగ్గకుండా మరింత పెరుగుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. "అనుమతి ఉందంటే అసలు బీసీఐ ఆమోద ఉత్తర్వు ఎక్కడ?.. అఫిలియేషన్ ఏ యూనివర్సిటీది?.. కౌన్సిలింగ్‌కు ముందు ఎవరు ధృవీకరించారు?.. ఒకే కోర్సుకు వేర్వేరు వివరాలు ఎందుకు వస్తున్నాయి?.. రేపు విద్యార్థుల డిగ్రీలపై సమస్య వస్తే బాధ్యత ఎవరు తీసుకుంటారు?" అన్న ప్రశ్నలు ఇప్పుడు న్యాయవర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. బీసీఐ అసలు ఆమోద ఉత్తర్వు, అఫిలియేషన్ పత్రాలు, కౌన్సిలింగ్‌కు ముందు జరిగిన ధృవీకరణ ప్రక్రియ, బీసీఐ పేరిట ప్రచారంలో ఉన్న లేఖ ప్రామాణికతపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్లు పెరుగుతున్నాయి. అధికారిక సంస్థలు వెంటనే వివరణ ఇవ్వకపోతే ఈ వివాదం కేవలం ఒక కాలేజీ పరిమితిలోనే కాకుండా, రాష్ట్ర లా విద్యా వ్యవస్థ విశ్వసనీయతపైనే పెద్ద ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# తమిళనాడు గవర్నర్ వైఖరి అప్రజాస్వామికం

**- డా.తులసిరెడ్డి**

వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ:తమిళనాడు ఇంఛార్జీ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ వైఖరి అప్రజాస్వామికం అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. తమిళనాడు గవర్నర్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా వ్యవహరిస్తున్నట్లు విరుచుకుపడ్డారు. బలనిరూపణకు కావాల్సింది అసెంబ్లీలో, గవర్నర్ బంగ్లాలో కాదన్నారు. రాజ్యాంగంలో 164 అధికరణ ప్రకారంగానైనా గతంలో జరిగిన అనేక సందర్భాల పరంగానైనా, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారంగానైనా, సర్కారియా కమిషన్ తదితర కమిషన్ల నివేదికల ప్రకారంగానైనా శాసనసభలో ఏకైక అతిపెద్ద పార్టీ నియకుడైన విజయ్ ని గవర్నర్ తక్షణమే ముఖ్యమంత్రిగా ఆహ్వానించి శాసనసభ విశ్వాసం చూరగొనే అవకాశం ఇవ్వాలని తులసిరెడ్డి అన్నారు. బిజెపి నాయకులు కక్కుర్తి రాజకీయాలకు పాల్పడడం అత్యంత దురదృష్టకరమన్నారు. టివికే అధినేత విజయ్ ని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని, అసెంబ్లీలో బల నిరూపణకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఈ కార్యక్రమంలో ప్రసాద్ గౌడ్, విజయ్ భాస్కర్, అమర్, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యం

## ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన చమర్తి







రాజంపేట,(ప్రజా సీమ) : ప్రజల మౌలిక అవసరాల్లో త్రాగునీరు అత్యంత ముఖ్యమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. శుక్రవారం నాడు రాజంపేట పట్టణం ముకుందర గడ్డ వీధి శ8వ వార్డురి నందు పర్యటిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన నూతన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను పార్టీ ముఖ్య నాయకులతో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో స్వచ్ఛమైన నీటి కొరత ఉందని గుర్తించి ఈ శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని తెలియజేశారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు నాణ్యమైన నీరు పొందేలా ఈ ప్లాంట్ ఉపయోగపడుతుందని చమర్తి తెలియజేశారు. ప్రజలు ఈ నీటి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పాటించాలని చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. ఇటీవల "చమర్తి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ" వీధి బాటలో ఉన్న చమర్తి దృష్టికి ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న నీటి సమస్యను తీసుకురాగా తక్షణమే పరిష్కరించిన చమర్తి జగన్ మోహన్ రాజు కి వార్డు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు,పట్టణ ప్రధాన కార్యదర్శి అడపాల శ్రీనివాసులు, రాష్ట్ర డైరెక్టర్ గుల్జార్ భాష,మాజీ పట్టణ అధ్యక్షులు సంజీవరావు,వ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టడుగున అటవీశాఖ

అనేక విభాగాల్లో బలహీనంగా కనిపించిందని సమాచారం.

**ప్రేమకు తగ్గ పర్యవేక్షణ ఉందా?**

పవన్‌కల్యాణ్ పర్యావరణం, అడవులపై తనకున్న ఆసక్తి కారణంగానే అటవీశాఖను కోరుకొని తీసుకున్నట్లు గతంలో ప్రకటించారు. కానీ శాఖ పనితీరుపై ఆయన ప్రత్యక్ష సమీక్షలు, ఫీల్డ్ విజిట్లు, అక్రమాలపై చర్యలు, పనితీరు సమీక్ష సమావేశాలు వంటి అంశాలు పెద్దగా కనిపించలేదన్న విమర్శలు శాఖలోనే వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా అటవీశాఖలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న అధికారులకే కీలక బాధ్యతలు అప్పగించడం, నిజాయితీ అధికారులను లూప్‌లైన్ పోస్టులకు పరిమితం చేయడం పరిస్థితిని మరింత దిగజార్చిందన్న అభిప్రాయం ఉంది. గతంలో వివాదాల్లో చిక్కుకున్న అధికారులు కూడా ప్రస్తుతం కీలక పర్యవేక్షణ పోస్టుల్లో కొనసాగుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**సలహాదారులు సహాయపడలేదా?**

ఈ శాఖకు ఇద్దరు సలహాదారులు ఉండటం కూడా ఇప్పుడు చర్చనీయాంశమైంది. వారిలో ఒకరు రిటైర్డ్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ కాగా, మరొకరు పర్యావరణ కార్యకర్తగా గుర్తింపు పొందిన వ్యక్తి. లక్షల్లో జీతభత్యాలు తీసుకుంటున్న ఈ వ్యవస్థ ఉన్నప్పటికీ శాఖ పనితీరులో గణనీయమైన మార్పు కనిపించలేదని అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఫీల్డ్ రియాలిటీపై మంత్రికి సరైన ఫీడ్‌బ్యాక్ వెళ్లలేదన్న విమర్శలు ఉన్నాయి.

**ఫీల్డ్‌లో కనిపించని ఫారెస్ట్ ఆఫీసర్లు**

అటవీశాఖలో జిల్లా స్థాయిలో అత్యంత కీలకమైన పోస్టు డీఎఫ్‌వోది. ఇది ఆలిండియా సర్వీస్ క్యాడర్‌కు చెందిన పోస్టు. కానీ చాలా జిల్లాల్లో డీఎఫ్‌వోలు ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్లు, అక్రమ కలప రవాణాపై దాడులు, అడవి పర్యటనలు, సా మిల్లుల తనిఖీలు చేస్తున్న దాఖలాలు కనిపించడం లేదని స్థానిక స్థాయిలో విమర్శలు ఉన్నాయి. దీంతో కింది స్థాయి సిబ్బంది కూడా అడవులకంటే పట్టణ కేంద్రాల్లోనే ఎక్కువగా ఉంటున్నారని, రేంజర్లు నుంచి బీట్ అధికారుల వరకు కార్యక్షేత్రాన్ని వదిలేశారని ఆరోపణలు ఉన్నాయి.

**కంపా నిధుల ఫలితాలు ఎక్కడ?**

అక్రమ నరికివేతలు అరికట్టేందుకు కేంద్రం కంపా పథకం ద్వారా భారీ నిధులు ఇస్తోంది. గిరిజన యువతతో స్ట్రైకింగ్ ఫోర్స్‌లు, బేస్ ఫోర్స్‌లు ఏర్పాటు చేశారు. కానీ ఫలితంగా రెగ్యులర్ సిబ్బంది బాధ్యతలు పూర్తిగా థర్డ్‌పార్టీలకు బదిలీ అయిన పరిస్థితి ఏర్పడిందన్న విమర్శలు ఉన్నాయి. అడవుల్లో పర్యవేక్షణ తగ్గిపోవడంతో అక్రమ కలప రవాణా, టింబర్ డిపోల దందా, అనుమతుల వ్యవస్థలో అవకతవకలు పెరిగినట్లు సమాచారం.

**అనుమతులు ఆన్‌లైన్లో.. అవినీతి ఆఫ్‌లైన్లో?**

కలప రవాణా, టింబర్ అనుమతులు ఇప్పుడు ఆన్‌లైన్‌లో ఉన్నప్పటికీ వాటి భౌతిక ధృవీకరణ పూర్తిగా బలహీనపడిందని చెబుతున్నారు. ఎంత కలపకు అనుమతి ఇచ్చారు? డిపోలో ఎంత ఉంది? సా మిల్లులో ఎంత నిల్వ ఉంది? అనే పర్యవేక్షణ దాదాపు నిలిచిపోయిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఫేక్ పర్మిట్లు, అధిక రవాణా, అక్రమ నిల్వలు పెరిగాయన్న అనుమానాలు ఉన్నాయి.

**సముద్ర తాబేళ్ల నుంచి ఏనుగుల వరకు... సంరక్షణ ఎవరి చేతిలో?**

వన్యప్రాణి సంరక్షణలో కూడా పరిస్థితి ఇలాగే ఉందన్న విమర్శలు ఉన్నాయి. సముద్ర తాబేళ్ల సంరక్షణలో ప్రభుత్వ శాఖ కంటే స్వచ్ఛంద సంస్థలే ఎక్కువ పని చేస్తున్నాయని చెబుతున్నారు. ఏనుగుల నియంత్రణకు ప్రత్యేక ట్రాకర్లు, విదేశీ పక్షుల సంరక్షణకు వాచర్లు, అడవుల పర్యవేక్షణకు ఔట్‌సోర్సింగ్ బృందాలు... ఇలా ప్రతి కీలక బాధ్యతను థర్డ్‌పార్టీలకే అప్పగించిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. దీంతో అసలు శాఖ పాత్ర క్రమంగా ఫైళ్ల నిర్వహణ, అనుమతులు, బిల్లుల క్లియరెన్స్‌కే పరిమితమైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**రక్షించేవాళ్లను శిక్షించారు**

అటవీ శాఖలో ముక్కుసూటితనంతో పనిచేసే అధికారులను పక్కకు తప్పించడం కూడా తీవ్ర అసంతృప్తికి కారణమైంది. ఫీల్డ్‌లో కఠిన చర్యలు తీసుకున్న కొందరు అధికారులు ట్రైనింగ్ సెంటర్లు, ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ అయ్యారని, అదే సమయంలో "అనుకూల" అధికారులకు కీలక బాధ్యతలు ఇచ్చారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రిటైర్డ్ ఉన్నతాధికారుల ప్రభావం కూడా ఇప్పటికీ శాఖలో కొనసాగుతోందని, వ్యక్తిగత కక్షలు పోస్టింగ్‌లపై ప్రభావం చూపుతున్నాయని విమర్శలు ఉన్నాయి.

**ముఖ్యమంత్రి అసంతృప్తి వెనుక కారణమిదేనా?**

ప్రభుత్వ వర్గాల సమాచారం ప్రకారం అటవీశాఖ పనితీరుపై ముఖ్యమంత్రి కార్యాలయానికి గత కొంతకాలంగా వరుస ఫిర్యాదులు వెళ్తున్నట్లు తెలుస్తోంది. పోడు వ్యవసాయం, కాఫీ సాగు, కొల్లేరు పరిరక్షణ, అక్రమ కలప రవాణా, ఫీల్డ్ విజిట్ల లోపం వంటి అంశాలపై ప్రత్యేక నివేదికలు కూడా వెళ్లినట్లు సమాచారం. అందుకే ఇటీవల జరిగిన సమీక్షల్లో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ స్థాయి అధికారుల పనితీరుపై కూడా ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**అటవీశాఖను కాపాడాలంటే...**

అటవీశాఖలో పరిస్థితి మారాలంటే కేవలం ఫైళ్ల సమీక్షలు, వీడియో కాన్ఫరెన్స్‌లు, పవర్‌పాయింట్ ప్రజెంటేషన్లు సరిపోవని అధికారులు చెబుతున్నారు. అడవులను నిజంగా కాపాడాలంటే క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాల్సిందేనని అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా డీఎఫ్‌వోలు, రేంజర్లు, బీట్ అధికారులు కార్యాలయాలకు పరిమితం కాకుండా అడవుల్లో తిరగాల్సిన పరిస్థితి రావాలని అంటున్నారు. ప్రస్తుతం ఫీల్డ్ విజిట్లు తగ్గిపోవడం వల్లే అక్రమ కలప రవాణా, అక్రమ నరికివేతలు, పర్యవేక్షణ లోపాలు పెరిగాయని చెబుతున్నారు.

**డీఎఫ్‌ఓలను బాధ్యులను చేస్తే సరి**

అటవీశాఖలో డీఎఫ్‌వో స్థాయి అధికారుల బాధ్యతలను స్పష్టంగా నిర్ధారించి, ఏ జిల్లాలో ఏం జరుగుతుందో నేరుగా వారినే బాధ్యులను చేసే వ్యవస్థ రావాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. అక్రమ కలప దందాపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి టింబర్ డిపోలు, సా మిల్లులు, రవాణా అనుమతులపై సమగ్ర తనిఖీలు చేయాలని సూచిస్తున్నారు. కంపా నిధుల వినియోగంపై సోషల్ ఆడిట్ నిర్వహించి, నిజంగా అడవుల అభివృద్ధికి ఖర్చు అవుతున్నాయా లేదా కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయా అన్నది బయటపెట్టాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

**ఫారెస్ట్ స్టాఫ్ కు ఫీల్డ్ ట్రాకింగ్**

అలాగే ఫారెస్ట్ స్టాఫ్‌కు బయోమెట్రిక్ ఆధారిత ఫీల్డ్ ట్రాకింగ్ వ్యవస్థ తీసుకొస్తే ఎవరు నిజంగా అడవుల్లో పనిచేస్తున్నారు, ఎవరు కార్యాలయాలకే పరిమితమయ్యారు అన్నది స్పష్టంగా తెలుస్తుంది. డ్రోన్ సర్వేల ద్వారా అడవుల పర్యవేక్షణ, అక్రమ నరికివేతల గుర్తింపు, ఆక్రమణల మ్యాపింగ్ చేపట్టాల్సిన అవసరం ఉందని పర్యావరణ వర్గాలు సూచిస్తున్నాయి. నిజాయితీగా పనిచేసే అధికారులను లూప్‌లైన్ పోస్టుల్లో పెట్టకుండా కీలక స్థానాల్లో కొనసాగిస్తేనే వ్యవస్థలో మార్పు వస్తుందని చెబుతున్నారు.

**థర్డ్ పార్టీలు తగ్గాలి**

ప్రస్తుతం ప్రతి పనినీ థర్డ్‌పార్టీలకు అప్పగించే ధోరణి పెరిగిపోవడంతో అసలు అటవీశాఖ పాత్ర బలహీనపడుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. వన్యప్రాణి సంరక్షణ నుంచి అడవుల పర్యవేక్షణ వరకు అన్నింటికీ బయటి సంస్థలపై ఆధారపడటం వల్ల శాఖ సిబ్బందిలో బాధ్యతారాహిత్యం పెరుగుతోందనే ఆందోళనలూ ఉన్నాయి. దీనికితోడు రాజకీయ జోక్యం, పోస్టింగుల రాజకీయాలు, ఒత్తిళ్లు కూడా శాఖ పనితీరును తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితులు మారకపోతే రక్షకుడి హయాంలోనే అడవులు, పర్యావరణానికి తీరని నష్టం

PRGI Regd. No : APTEL/26/A0819
నేటిపత్రిక
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# 7వ అదనపు జిల్లా కోర్టు ఏపీపీగా గణపతి నియామకం శుభసూచకం

## - ఘనంగా సన్మానించిన ఆయన మిత్రబృందం



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లెలోని ఏడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ)గా న్యాయవాది జె.గణపతి నియామకం శుభపరిణామమని ఆయన మిత్రబృందం పేర్కొన్నారు.ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ హోమ్ ఉత్తర్వుల మేరకు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ఏపీ రామకోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేసిన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో శుక్రవారం జన్నే సుబ్బ నాయుని,ఎ.ఆంజనేయులు నాయుని,బూచుపల్లి వేమనారాయణ నాయుని,నాగార్జున నాయుని,అలకం ప్రకాష్ నాయుని,రమణ బోయకొండ,పి.వెంకటరమణ,సాయి చైతన్య వారి కుటుంబ సభ్యులు,జి.వి నాయుడు తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయవాదిగా సుదీర్ఘ అనుభవం కలిగిన జె.గణపతి ఏపీపీగా ప్రజలకు సత్వర న్యాయం అందిస్తారన్నారు.క్లిష్టమైన కేసులను చాకచక్యంగా పరిష్కరించడంలో ఆయన దిట్టని కొనియాడారు.అటువంటి వ్యక్తిని ఏపీపీగా నియమించడం అందరికీ గర్వకారణమని,న్యాయవ్యవస్థ గర్వపడేలా ఆయన పనిచేస్తారని ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు.

# విచారణల పేరిట వేధించడమే కూటమి నైజం

## - సజ్జల భార్గవ రెడ్డికి నిస్సార్ అహమ్మద్ సంఘీభావం



మదనపల్లె (ప్రజా సీమ) : వేధించడానికే విచారణ పేరుతో వైఎస్సార్సీపీ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడు సజ్జల భార్గవ రెడ్డిని కూటమి ప్రభుత్వంలో పోలీసు స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారని మదనపల్లె వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆరోపించారు.కేసు విచారణ నిమిత్తం వైఎస్సార్సీపీ సోషల్ మీడియా వింగ్ అధ్యక్షుడు సజ్జల భార్గవ రెడ్డి గురువారం మదనపల్లె డీఎస్పీ కార్యాలయానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఆధ్వర్యంలో ఆయనకు సంఘీభావం తెలుపుతూ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో డీఎస్పీ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ సజ్జల భార్గవ రెడ్డిపై కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుతోనే అక్రమ కేసులు నమోదు చేశారని ఆరోపించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ అభిప్రాయ వ్యక్తీకరణ స్వేచ్ఛ ఉందని,సోషల్ మీడియాలో ప్రజా సమస్యలపై స్పందించినందుకు ఇలాంటి కేసులు నమోదు చేయడం తగదని ఆయన పేర్కొన్నారు.విచారణకు హాజరైన సజ్జల భార్గవ రెడ్డికి చట్టపరమైన ప్రక్రియకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.నిజం ఎప్పటికైనా వెలుగులోకి వస్తుందని,రాజకీయ ఒత్తిడులతో కేసులు నమోదు చేసినా న్యాయం తప్పకుండా జరుగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.వైఎస్సార్సీపీ నాయకులు ఆయనకు మద్దతుగా నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నిస్సార్ అహమ్మద్ తోపాటు వి.ఎస్.రెడ్డి, ఇర్ఫాన్ షేక్,పాగొండ ఖలీల్ బి.కొత్తకోట,శ్రీనివాసులు, మహేష్,జావేద్, రహమతుల్లా,పవన్,ఫిరోజ్,తానిర్,మహేష్ గ్రానైట్, నాగమణి,ధనలక్ష్మి,ఇమ్రాన్,ఎన్.నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలలో అద్భుత ప్రతిభతో సత్తాచాటాలి

## - జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జెసి శివ్ నారాయణ శర్మ వెల్లడి




మదనపల్లె (ప్రజా సీమ) : యువత క్రీడల్లో రాణించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆకాంక్షించారు.అన్నమయ్య జిల్లా క్రీడా అభివృద్ధి సంస్థ (డీఎస్ఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్-2026కు సంబంధించిన క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమం శుక్రవారం మదనపల్లె జిల్లా కలెక్టరేట్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జేసి,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జేసి శివ్ నారాయణ శర్మ మాట్లాడుతూ యువత క్రీడల వైపు మరింతగా ముందుకు రావాలని,రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందన్నారు.సమ్మర్ కోచింగ్ క్యాంపుల ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను మెరుగుపరుచుకుని జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర,అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడాకారుల నైపుణ్యాలను గుర్తించి కోచ్‌లు వారికి మెరుగైన శిక్షణ అందించాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ సమ్మర్ కోచింగ్ క్యాంప్-2026 ద్వారా పిల్లలకు ఉచితంగా క్రీడా పరికరాలు అందజేస్తోందన్నారు.మొబైల్,టీవీలకు పరిమితం కాకుండా యువత శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకునేలా ఉదయం,సాయంత్రం క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.క్రికెట్,ఫుట్‌బాల్,హాకీ,జావెలిన్ త్రో తదితర క్రీడలకు అవసరమైన ఫిట్నెస్ సామగ్రిని జిల్లా క్రీడా అభివృద్ధి సంస్థ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 31 వేల మంది క్రీడాకారులు క్రీడా యాప్‌లో నమోదు చేసుకోగా,అన్నమయ్య జిల్లాలోనే 1,500 మందికిపైగా నమోదు కావడం అభినందనీయమని డీఎస్ఏ అధికారి జి.చంద్రశేఖర్ తెలిపారు.జిల్లాలో 50 సమ్మర్ కోచింగ్ క్యాంపులు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలో నిర్వహిస్తున్న 50 సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఇంచార్జులు,కోచ్‌లు,క్రీడాకారులు,క్రీడాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్న వెంకటరమణ స్వామి ఆలయ చైర్మన్ నవీన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# హిమాలయాల్లో మిట్స్ విద్యార్థుల ట్రెక్కింగ్,రివర్ రాఫ్టింగ్

## - అభినందించిన ఛాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి






కురబలకోట (ప్రజా సీమ) : మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇనిస్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని ఎన్.సి.సి క్యాడెట్లు గంగరపు జ్యోతీశ్వర్,రామిరెడ్డి లక్ష్మణ్ మరియు ఎమ్.భార్గవిలు భారతీయ హిమాలయన్ సెంటర్ ఫర్ అడ్వెంచర్ అండ్ ఎకో-టూరిజం నిర్వహించిన నేషనల్ లెవెల్ అడ్వెంచర్ మరియు మౌంటెనీరింగ్ క్యాంప్‌ను విజయవంతంగా పూర్తిచేశారని యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిక్కింలోని చెమ్చేలో ఉన్న ఇండియన్ హిమాలయన్ సెంటర్ ఫర్ అడ్వెంచర్ అండ్ ఎకో-టూరిజం (ఐహెచ్ సీఏఈ) ఉన్నత స్థాయి పర్వతారోహణ శిక్షణ మరియు పర్యావరణ పరిరక్షణకు అంకితమైన ప్రతిష్టాత్మక జాతీయ సంస్థ అని ఆయన అన్నారు.ఇండియన్ మౌంటెనీరింగ్ ఫౌండేషన్ (ఐఎంఎఫ్) గుర్తింపు పొందిన ఈ కేంద్రం పర్వతారోహణ,రాక్ క్రాఫ్ట్ మరియు ఐస్ క్రాఫ్ట్ వంటి రంగాలలో అత్యుత్తమ శిక్షణను అందిస్తోందని తెలిపారు.ఈ శిక్షణలో ఏపీ మరియు తెలంగాణ రాష్ట్రాలనుండి 15 మంది క్యాడెట్స్ పాల్గొనగా,అందులో మిట్స్ విద్యార్థులు పాల్గొనడం గర్వకారణమని తెలిపారు.సుమారు 6,582 అడుగుల ఎత్తులో ఉన్న హిమాలయ ప్రాంతాలలో ట్రెక్కింగ్,రివర్ రాఫ్టింగ్ మరియు పారాగ్లైడింగ్ వంటి సాహస కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు తమ శారీరక దృఢత్వాన్ని,ఆత్మవిశ్వాసాన్ని మరియు నాయకత్వ లక్షణాలను మెరుగుపరుచుకున్నారన్నారు.అదేవిధంగా పర్వతారోహణ,రాక్ క్లైంబింగ్,ట్రెక్కింగ్ వంటి కఠిన శిక్షణల ద్వారా ప్రకృతి సవాళ్లను ఎదుర్కొంటూ జట్టు భావనతో పనిచేయడం,దేశ సేవకు సిద్ధమవడం వంటి విలువలు పెంపొందుతాయన్నారు.ప్రతి క్యాడెట్ కూడా తమవంతు దేశ రక్షణకు పాటుపడాలని ఆయన సూచించారు.ప్రతి సంవత్సరం ఎన్.సి.సి క్యాడెట్స్ తమ యూనివర్సిటీకి ఎంతో పేరు ప్రతిష్టలను తీసుకువస్తున్నారని,జాతీయస్థాయి వేదికలపై ఇటువంటి శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులలో క్రమశిక్షణ,సాహస స్ఫూర్తి మరియు నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంలో మిట్స్ యూనివర్సిటీ అగ్రగామిగా నిలుస్తోందని ఆయన తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమానికి క్యాంప్ కోర్స్ డైరెక్టర్ కాజీ షెర్పా మరియు ట్రైనింగ్ ఆఫీసర్ నకుల్ గిరి పర్యవేక్షణ వహించినట్లు తెలిపారు.శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన ఎన్.సి.సి విద్యార్థులు యూనివర్సిటీ ఫౌండర్ అండ్ చాన్సలర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ఎన్సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎన్.నవీన్ కుమార్,35 ఆంధ్ర బెటాలియన్ చిత్తూర్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ మోనిష్ ఎన్.వి,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టనెంట్ కల్నల్ పి.లోకనాథన్ మరియు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# వ్యవసాయ పనిముట్ల కొరకు రైతులు దరఖాస్తు చేసుకోండి

## - ప్రభుత్వ సబ్సిడీ ధరలకు అందిస్తాం
## - చిట్వేలి మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్



చిట్వేలి (ప్రజా సీమ) : మండలంలో ఉన్న రైతులందరికీ సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మేకానైజే షన్ పథకం కింద ప్రభుత్వ రాయితీ తో వ్యవసాయ పనిముట్లు రైతులకు అందించిన నున్నట్లు చిట్వేలి మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్, వెల్లడించారు. శుక్రవారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న వి ఏ ఏ, లేదా వి హెచ్ ఏ, లను సంప్రదించి వారి సహాయంతో లేదా స్వయంగా ఆన్లైన్లో ఈ నెల 19వ తేదీ వరకు వ్యవసాయ పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ఈనెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఎక్కువ దరఖాస్తులు వస్తే జాయింట్ కలెక్టర్ సమక్షంలో లాటరీ విధానంలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. లిస్టు ప్రతి రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరుగుతుందని తెలియజేశారు. లబ్ధిదారులు గడువులోపు నాన్ సబ్సిడీని కంపెనీకి పంపించే వ్యవసాయ పనిముట్లు సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఎస్సీ, ఎస్ టి, సన్న చిన్న కారు మహిళా రైతులకు 50 శాతం రాయితీ ప్రభుత్వం అందిస్తుందని చెప్పి తెలియజేశారు. ఇతరులకు 40 శాతం రైతు కింద పనిముట్లు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన తెలియజేశారు. ఆన్లైన్ దరఖాస్తు కి ఎటువంటి రుసుము చెల్లించిన అవసరం లేదని తెలియజేశారు. 40 హెచ్పి లోపు ట్రాక్టర్లు, మరియు చిన్న ట్రాక్టర్లు, ట్రాక్టర్ తో వాడే రోటవేటర్, నాగళ్ళు, మడకలు, లెవలింగ్ బ్లేడ్స్, అన్ని రకాల స్పేర్స్, పవర్ విడర్లు పవర్ టెల్లర్స్, వాటి కొరకు కూడా దరఖాస్తు చేసుకొని సబ్సిడీతో కూడినటువంటి రైతు పనిముట్లు ప్రభుత్వం అందజేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని కావలసిన పరికరాల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## - తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు
## - ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరణ





రాజంపేట ,(ప్రజా సీమ) :ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం నాడు స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులను జగన్ మోహన్ రాజు స్వీకరించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని,ప్రతి దరఖాస్తుకు పరిష్కారం చూపుతామని చమర్తి స్పష్టం చేశారు. అంతకుముందు రాజంపేట మండలం మందరం,గ్రామానికి చెందిన కడప లక్ష్మమ్మ ప్రస్తుత వైకాపా ఎమ్మెల్యే గన్ మెన్ తమ భూమిని ఆక్రమించుకున్నారని,భయపెడుతున్నారని,ప్రజా దర్బార్ నందు ఫిర్యాదు చేశారు.అదేవిధంగా భూ సమస్యలు, వీటితోపాటు మౌలిక సదుపాయాల కల్పన,పెన్షన్స్,డ్రైనేజ్,రోడ్డు నిర్మాణం వంటి సమస్యలపై ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేటిపత్రిక
PRGI Regd. No : APTEL/26/A0819
ప్రజాసీమ
జాతీయ తెలుగుదినపత్రిక



# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

**- తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**- మున్సిపల్ సిబ్బంది కొరతకు ప్రత్యామ్నాయ మార్గాల సూచన**



రాజంపేట(ప్రజా సీమ):ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దని మునిసిపల్ అధికారులకు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు రాజంపేట పట్టణం నందు పర్యటిస్తూ మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ అధ్యక్షతన అధికారులతో చమర్తి సమావేశమయ్యారు.

**ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి**

**తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు** :ప్రజాదర్బార్ లో వినతులు స్వీకరణఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రజలు వారి అవసరాల నిమిత్తం కార్యాలయానికీ వచ్చినప్పుడు వారిచ్చే దరఖాస్తులను సకాలంలో పరిష్కారం చేసి జవాబుదారీతనంతో విధులు నిర్వర్తించాలన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా,వారికి అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడమే కాకుండా సంక్షేమ పథకాల అమలులో అర్హులకు లబ్ధి చేకూరే విధంగా కృషి చేయాలన్నారు. ఇటీవల చమర్తి ఇంటింటికి తెలుగుదేశం పార్టీ వీధి బాట కార్యక్రమంలో భాగంగా తన దృష్టికి వచ్చిన పారిశుద్ధ్య సమస్యను తీవ్రంగా పరిగణించి ప్రజారోగ్యం దృష్ట్యా డ్రైనేజీ సమస్యను త్వరగా తిన పరిష్కరించాలని ఆదేశించారు. అంతకుముందు శానిటేషన్కు సంబంధించి సిబ్బంది కొరత తదితర అంశాలపై కమిషనర్ చమర్తి దృష్టికి తీసుకురాగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రజక సంఘాల రాయలసీమ జోన్ ఇంఛార్జిగా సి.రామ్మూర్తి

**- రజక సంఘాల సమాఖ్య ఫౌండర్ షణ్ముగం వెల్లడి**



మదనపల్లె (ప్రజా సీమ) : ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల సమాఖ్య రాయలసీమ జిల్లాల జోన్ ఇన్చార్జిగా సి.రామ్మూర్తిని ఎపి రజక సంఘాల సమాఖ్యా చైర్మన్ మరియు వ్యవస్థాపక అధ్యక్షులు షణ్ముగం ప్రకటించారు. అలాగే శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా షణ్ముగం మాట్లాడుతూ జాతిని ఏకం చేసి పురోభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడంలో క్రియాశీలకు పాత్ర పోషించాలని స్పష్టం చేశారు. అంతే కాకుండా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ ఫలాలను అర్హులందరికీ అందించే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం రామ్మూర్తి స్పందిస్తూ సమాజంలో వెనుకబడ్డ రజకులను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించడానికి తమ వంతు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. రజకుల జీవనోపాధికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలిచర్ల రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికంగా శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

**- హాజరైన వైకాపా సమన్వయకర్త ఎస్.నిస్సార్ అహమద్**





మదనపల్లె (ప్రజా సీమ) : పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి కల్యాణమండపం ఎదురుగా రింగ్ రోడ్ హనుమాన్ జంక్షన్ వద్ద నూతనంగా పునర్నిర్మించిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా నిర్వహించబడింది. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు మదనపల్లె వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిస్సార్ అహమద్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులతో కలసి జరిగిన కార్యక్రమంలో నిస్సార్ అహమద్ మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మికత,సామరస్యం,మానవ విలువలు పెంపొందించడంలో దేవాలయాల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్సు,రాష్ట్ర అభివృద్ధి,యువతకు మంచి భవిష్యత్తు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. పంచముఖ ఆంజనేయ స్వామి భక్తులకు ధైర్యం,ఆత్మవిశ్వాసం,శక్తిని ప్రసాదించే దైవమని,ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. మదనపల్లెలో ఆలయ పునర్నిర్మాణానికి సహకరించిన దాతలు,కమిటీ సభ్యులు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,మాజీ కౌన్సిలర్ శ్రీనివాసులు,నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,గ్రానైట్ మహేశ్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,వడిగల శ్రీకాంత్,చరణ్,బయ్యారెడ్డి,ఫక్రుద్దీన్,తిమ్మయ్య,మాలెపాడు చలపతి,నజీర్,భాను,మహేశ్ తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక భక్తులు,అతిథులకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక సత్కారం నిర్వహించారు.

# భేటీ పడావ్ బేటి బచావో

**- అన్ని రంగాలలో విద్యార్థినీలు ఎదగాలి - తాసిల్దార్ స్పందన, సిడిపిఓ నిర్మల జ్యోతి**





చిట్వేలి(ప్రజా సీమ) : భేటీ పడావో బేటి బచావో అన్న నినాదంతో ప్రతి ఆడబిడ్డ అన్ని రంగాలలో ముందుండాలని పదవ తరగతి పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలకు మొదటి రెండవ మూడవ ర్యాంకులు సాధించిన 49 మంది స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా ఉన్నత స్థాయి అధికారులు తరపున డాక్యుమెంట్ ఫైల్స్ ను అందించామని చిట్వేలి తాసిల్దార్ స్పందన, సిడిపిఓ నిర్మల జ్యోతి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ లు ఖాజాముద్దీన్, ఈశ్వరయ్య, లు వెల్లడించారు. శుక్రవారం, చిట్వేలి ప్రజాపరిషత్ సభా భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 49 మంది విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకు చదువు ఎంతో ముఖ్యము వారి విజ్ఞానాన్ని జ్ఞానాన్ని ఎంతో పెంపొందిస్తుందని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థిని చదువులతోనే వారి ఎదుగుదల సాధ్యమవుతుందని తెలియజేశారు. బాల్య వివాహాలపై ప్రత్యేక నికా ఏర్పాటు చేశామన్నారు. ఆడపిల్లను చదివించడం ఎంత ముఖ్యమో వారిని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని అది మన అందరి బాధ్యతగా తల్లితండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. అనంతరం 550 మార్కులు దాటిన విద్యార్థినీలకు మెమోటో సాలువాతో సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుంధరమ్మ, విజయ కుమారి, సురేఖ రాణి, కస్తూరిబా గాంధీ కళాశాల ప్రిన్సిపల్ తులసి, ఏపీఎం చంద్రకళ, ప్రధాన ఉపాధ్యాయులు దుర్గరాజు, ఐ సి డిఎస్ చిట్వేలి శాఖ సంబంధించిన కిషోరి వికాసంలో భాగంగా అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు.

# జియో నెట్‌వర్క్ స్తంభనం -- ప్రజలు తీవ్ర ఇబ్బందులు



పుల్లంపేట (ప్రజా సీమ) : తిరుపతి జిల్లా పుల్లంపేట మండల కేంద్రంలో గత 20 రోజులుగా జియో నెట్‌వర్క్ పూర్తిగా స్తంభించిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా జియో ఫైబర్ మరియు మొబైల్ నెట్‌వర్క్ సేవలు సరిగా అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారులు, చిన్న చిన్న దుకాణదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అత్యంత వేగవంతమైన నెట్‌వర్క్‌గా పేరుగాంచిన జియో సేవలు ప్రస్తుతం పూర్తిగా మందగించిపోవడంతో వినియోగదారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ముఖ్యంగా ఇంటి నుంచే పనిచేసే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ పనులను సమయానికి పూర్తి చేయలేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వీడియో మీటింగ్‌లు, ఆన్‌లైన్ ప్రాజెక్టులు, ఫైల్ ట్రాన్స్‌ఫర్‌లు సరిగా జరగక ఉద్యోగాలపైనా ప్రభావం పడుతోందని వాపోతున్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ సేవలపై ఆధారపడే చిన్న వ్యాపారులు, నెట్ షాపులు, మొబైల్ రీచార్జ్ కేంద్రాలు కూడా నష్టపోతున్నాయి. డిజిటల్ చెల్లింపులు నిలిచిపోవడం, బిల్లింగ్ వ్యవస్థలు సరిగా పనిచేయకపోవడం వల్ల వ్యాపార కార్యకలాపాలు మందగించాయని వ్యాపారులు చెబుతున్నారు. ఇక ప్రస్తుతం పాఠశాలలకు సెలవులు ఉండటంతో విద్యార్థులు ఆన్‌లైన్ కోచింగ్‌లు, విద్యా కార్యక్రమాలు, వినోద కార్యక్రమాల కోసం ఇంటర్నెట్‌పై ఆధారపడుతున్నారు. అయితే నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవడంతో చిన్నపిల్లలు తీవ్ర అసహనానికి గురవుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ తరగతులు సరిగా వినిపించకపోవడం, వీడియోలు లోడ్ కాకపోవడం వల్ల విద్యార్థుల చదువుపై ప్రభావం పడుతోందని తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు జియో కస్టమర్ కేర్‌కు ఫిర్యాదులు చేసినప్పటికీ, "రిపేర్ పనులు జరుగుతున్నాయి" అనే సమాధానం తప్ప స్పష్టమైన పరిష్కారం కనిపించడం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. సమస్య ఎప్పుడు పరిష్కారమవుతుందో తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇలా కొనసాగితే జియో వినియోగదారులు ఇతర నెట్‌వర్క్‌లకు మారే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి నెట్‌వర్క్ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని ఖాతాదారులు కోరుతున్నారు.

# కురవ/కురుబ సంఘం నూతన మండల కమిటీ నియామకం

**సంఘ బలోపేతం, యువతకు రాజకీయ ప్రాధాన్యత పై చర్చ**



కలకడ (ప్రజా సీమ) : కలకడ మండల కేంద్రంలో కురవ/కురుబ సంఘం నూతన మండల కమిటీ నియామక సమావేశం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కలకడ మాజీ ఎక్స్ఎంపీపీ కాంతారావు,గౌని లక్ష్మన్న,కోటకొండ రఘునాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కులబాంధవులు, యువకులు, సంఘ నాయకులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో సంఘ ఐక్యత, సామాజిక అభివృద్ధి, యువత భవిష్యత్‌పై నాయకులు విస్తృతంగా చర్చించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కురవ/కురుబ సమాజం రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా మరింత అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాలకు సంఘటిత శక్తి ఎంతో అవసరమని, సంఘ బలోపేతంతోనే హక్కులు సాధించగలమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ కురుబ కులస్తులు అన్నిరంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర కమిటీ పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా ఆవుల కృష్ణమూర్తి, కార్యదర్శిగా కెంగన బాలాజీ, యువజన సంఘం అధ్యక్షుడిగా బడుకూరి గురునాథ్, ఉపాధ్యక్షుడిగా బండి విజేందర్‌ను నియమించారు. అలాగే వివిధ హోదాల్లో కమిటీ సభ్యులను ఎంపిక చేసి బాధ్యతలు అప్పగించారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని, కులబాంధవుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో సంఘాన్ని విస్తరించి యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్, మాజీ సర్పంచ్ కమల్నాథ్, తిమ్మయ్య, రెడ్డప్ప, సిద్దయ్యతో పాటు పలువురు కుల పెద్దలు, విద్యావంతులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి సంఘ ఐక్యతకు నాంది పలికింది.

# ఘనంగా ముగిసిన అన్నమయ్య జయంతి ఉత్సవాలు



రాజంపేట, (ప్రజా సీమ) : పద కవితా పితామహులు శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల వారి 618 వ జయంతి ఉత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిసాయి. అన్నమయ్య జయంతి రోజున శ్రీనివాస కళ్యాణంతో ప్రారంభమైన ఈ ఉత్సవాలు వారం రోజులపాటు జరిగాయి. ఇందులో భాగంగా ప్రతిరోజు సంగీత సభలు, హరికథలు కవి సమ్మేళనం, నృత్యం, నాటికలు ఎంతగానో అలరించాయి. ముగింపు రోజైన శుక్రవారం తాళ్లపాక ధ్యాన మందిరంలో ఎం. మోహన్, గోపికృష్ణ బృందం ఆలపించిన సంకీర్తనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం రాజంపేట బోయనపల్లి గ్రామానికి చెందిన శ్రీ కోదండరామ కళానాట్య మండలి మహేంద్ర స్వామి ఆధ్వర్యంలో కళాకారులు తాళ్లపాక అన్నమాచార్య జీవిత ఘట్టాల ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ సి. లత, తాళ్లపాక దేవాలయాల ఇన్స్పెక్టర్ బాలాజీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి ధర్మాచార్యులు గంగనపల్లి వెంకటరమణ వ్యాఖ్యతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రూపరాజు, శిరీష, వెంకటసుబ్బయ్య, చెన్నారెడ్డి, నారాయణ యాదవ్, వెంకటసుబ్బయ్య, హార్మోనియం సుబ్బరాయుడు, వయోలిన్ చంగల్ రాయలు, తబలా ప్రవీణ్ కుమార్, శృతి రాజేంద్ర ప్రసాద్ లు పాల్గొన్నారు.







# శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం

**- స్వామి అమ్మవార్ల కళ్యాణ వైభవం - ప్రత్యేక హోమాలు**

**-మండపం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి**



చిట్వేలి(ప్రజా సీమ) : చిట్వేలి మండల కేంద్రంలోని పాత చిట్వేలి కోటలో వెలసిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం కన్నుల పండుగగా ప్రారంభమైంది. శుక్రవారం, ప్రత్యేక హోమాలు వేద పండితుల మంత్రోక్షణ నడుమ స్వామి అమ్మవార్ల కళ్యాణ మండపంలో కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకులు ముక్క సాయి వికాస్ రెడ్డి, ప్రారంభోత్సవానికి విచ్చేశారు. వారికి ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక ఆహ్వానంపలికారు. ముందుగా భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఇరువురికి ఆశీర్వచనం అందజేశారు. సాలవాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 600 సంవత్సరాల చరిత్ర కలిగిన ఆలయం చిట్వేలిలో ఉండడం ఇక్కడి ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. చుట్టుపక్క ప్రాంతాలలో ఎక్కడా లేనివిధంగా ఇంత పెద్ద కళ్యాణ మండపాన్ని దాతల సహకారంతో మండపం పనులు మొదలుపెట్టి ఇప్పటికి వైభవంగా కళ్యాణ మండపం ఉండడం ఇక్కడ ప్రజలకు సౌకర్యార్థం చాలా అవసరం అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని వారు తెలియజేశారు. ఎంతో శక్తివంతమైన అమ్మవారిని దర్శించుకోవడం మా పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సుబ్బరాయుడు రాజు, వీరాంజనేయ రాజు, గూడూరు నాగరాజు, తిరుమల విశ్వనాథం నాయుడు, రెడ్డయ్య నాయుడు, మాజీ ఎంపీటీసీశివప్రసాద్ రాజు, మాదాసు నరసింహ, మద్దూరి మన్మధ, పెద్దం గారి సాయి, ఆలయ ప్రధాన అర్చకులు మృత్యుంజయ స్వామి, పాత చిట్వేలి గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల నిరోధక చర్యలపై అవగాహన

**- అగ్నిమాపక కేంద్ర ఇంఛార్జీ అధికారి బి.హరిబాబు**



వేంపల్లె నేటి పత్రిక ప్రజాసీమ: అగ్నిప్రమాదాల నిరోధక చర్యలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వేంపల్లె అగ్నిమాపక కేంద్ర ఇంఛార్జీ అధికారి బి.హరిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక కడపరోడ్డులోని మౌనిబాబా ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మ్యాక్ డ్రిల్ ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ సిలిండర్ ఉపయోగించిన అనంతరం రెగ్యులేటర్ ఆఫ్ చేయడం, పైప్ లైన్ క్రమం తప్పకుండా తనిఖీ చేపట్టాలని సూచించారు. చిన్న మంటలు సంభవించినప్పుడు నీరు, ఇసుక లేదా దుప్పటి కప్పి ఆర్పవచ్చన్నారు. అగ్నిప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా ప్రాణ నష్టాన్ని అరికట్టవచ్చని తెలిపారు. ఏదైనా ప్రమాదం సంబవించినప్పుడు భయపడకుండా వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహమ్మద్ రఫీ, సురేంద్రరెడ్డి, సంజీవరెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తన ప్రతిష్టను దెబ్బతీసేందుకే సోషల్ మీడియా దుష్ప్రచారం

**- డీఎస్పీకి జంగాల శివరాం రాయల్ ఫిర్యాదు**



మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం తనపైపై సోషల్ మీడియా,వాట్సాప్ వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తూ నిరాధార ఆరోపణలు చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం డీఎస్పీకి ఫిర్యాదు అందజేశారు. కొంతమంది కావాలనే తప్పుడు సమాచారం ప్రచారం చేస్తూ చైర్మన్ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా సోషల్ మీడియాలో ట్రోలింగ్ చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల వల్ల ప్రజల్లో అపోహలు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దుష్ప్రచారం వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీఎస్పీని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు,అభిమానులు జంగాల శివరాంకు మద్దతుగా నిలిచి ఇలాంటి తప్పుడు ప్రచారాలను ఖండించారు.

# మదనపల్లెలో రేపు విశ్వబ్రాహ్మణ సంఘం అభినందన సభ


**- హాజరుకానున్న టిడిపి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ బాబు,ఎమ్మెల్యే షాజహాన్ బాషా**

**- జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు పిలుపు**



మదనపల్లె (ప్రజా సీమ) : ఈనెల 10వ తేదీ రేపు అనగా (ఆదివారం) విశ్వకర్మ,విశ్వ బ్రాహ్మణ సంఘం అభినందన సభ నిర్వహిస్తున్నట్లు డివిజన్ పరిధిలోని ఆ సంఘం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి పట్టణానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టరుగా ఆయన సతీమణి పచ్చిపాల తులసి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని పుంగనూరు రోడ్డు,సిఎస్ఐ జెసిఎం ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10 గంటలకు జరిగే ఈ అభినందన సభకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన వారికి భోజన వసతి కల్పించడం జరుగుతుందన్నారు. కావున ఈ సభకు డివిజన్ పరిధిలోని విశ్వబ్రాహ్మణులు,తెలుగుదేశం పార్టీ శ్రేణులు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# 50% సబ్సిడీతో రైతులకు వ్యవసాయ పనిముట్లు.. సద్వినియోగం చేసుకోండి : పి సందీప్.



తిరుపతి జిల్లా కోడూరు ( ప్రజా సీమ )కోడూరు మండల రైతులకు లకు వ్యవసాయ పనిముట్లు రోటవేటర్లు మినీ ట్రాక్టర్లు పవర్ వీడర్లు,7 మడకలు,9మడకలు ఈనాడు కల్టివేటర్, పవర్స్ స్ప్రేయర్,బ్యాటరీ ప్రేయర్స్ సబ్సిడీ పైన వ్యవసాయ శాఖ నందు కలవు. ఎస్సీ ఎస్టీ,చిన్నా మరియు సన్నకార రైతులు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ మరియు ఇతరులకు 40 శాతం సబ్సిడీ వర్తిస్తుంది .కావలసిన రైతులు వారి యొక్క రైతు సేవా కేంద్రంలో ఆర్ఎస్కే ఇన్చార్జిని కలిసి వివరములు తెలుసు కోవాలని ఒక ప్రకటనలో వ్యవసాయ శాఖ అధికారి సందీప్ తెలియజేశారు.

# హెల్మెట్ లేని వాహనదారులకు కౌన్సిలింగ్

**- సిద్ధవటం ఎస్సై హారిక**





సిద్ధవటం( ప్రజా సీమ) : వాహనాల తనిఖీల్లో భాగంగా పలు ద్విచక్ర వాహనదారులకు మండల ఎస్సై హారిక కౌన్సిలింగ్ ఇచ్చారు మండల కేంద్రమైనసిద్దవట్టం గ్రామ శివారులోని ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం సాయంత్రం మండల ఎస్సై హారిక విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహదారులు వాహనాలు నడపాలని ప్రమాదవశాత్తు ఏమైనా జరిగితే హెల్మెట్ మీ ప్రాణాలను కాపాడుతుందని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు హెల్మెట్ వాహన పత్రాలు లేని 11 ద్విచక్ర వాహనదారుల యజమానులకు ఒక్కో వాహనానికి,185 రూ, చొప్పున ఫైన్ విధించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# పట్టణాభివృద్ధి పనులను వేగవంతం చేయండి


## - జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ ఆదేశం





మదనపల్లె (ప్రజా సీమ) : మదనపల్లి పట్టణంలో త్రాగునీటి సరఫరా,రోడ్లు,డ్రైనేజీ పనులు,పారిశుధ్య నిర్వహణ,పట్టణ కూడళ్ల సుందరీకరణ,పార్కుల అభివృద్ధి,ప్రాపర్టీ టాక్స్ మరియు వాటర్ టాక్స్ వసూళ్లపై సంబంధిత అధికారులతో శుక్రవారం ఉదయం మున్సిపాలిటీ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని మదనపల్లి పట్టణ ప్రత్యేక అధికారి మరియు జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని ప్రస్తుత జనాభా,త్రాగునీటి అవసరాలు,పనిచేస్తున్న బోర్‌వెల్లు,చేతిపంపులు,నీటి ట్యాంకుల వివరాలు,వేసవికాలంలో త్రాగునీటి సమస్యల నివారణకు చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.రామారావు కాలనీ,రెడ్డీస్ కాలనీ,మారుతి నగర్,వీక్లీ మార్కెట్ ప్రాంతాల్లో 14 బోర్లు ఎండిపోవడంతో ప్రత్యామ్నాయంగా 7 కొత్త బోర్లు తవ్వి వినియోగంలోకి తీసుకువచ్చినట్లు అధికారులు వివరించారు.అదనంగా మరికొన్ని బోర్ల కోసం చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.నీటి సమస్య ఉన్న ప్రాంతాలకు మున్సిపల్ ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీరు అందించడంతోపాటు నీటి నాణ్యత పరీక్షలను తరచూ నిర్వహించి ప్రజలకు నాణ్యమైన నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని,పారిశుధ్య కార్మికులు ప్రతిరోజు విధుల్లో హాజరయ్యేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.రోడ్లు,కాలువలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,విధులకు అనధికారికంగా గైర్హాజరయ్యే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అలాగే మున్సిపల్ పార్కులు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలని,పట్టణంలోని ముఖ్య కూడళ్లలో సుందరీకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రాపర్టీ టాక్స్,వాటర్ టాక్స్ వసూళ్లను సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఇంటింటికీ వెళ్లి బకాయిల వివరాలు తెలియజేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని,పారదర్శకంగా పన్నుల వసూళ్లు చేపట్టాలని సూచించారు.టాక్స్ చెల్లింపుల ద్వారా రహదారులు,తాగునీరు,డ్రైనేజీ,పారిశుధ్య సేవలు మెరుగుపడతాయని ప్రజలకు వివరించాలని తెలిపారు.ప్రతి వార్డు వారీగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ప్రాపర్టీ టాక్స్,వాటర్ టాక్స్ వసూళ్లను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,ఇంజనీరింగ్ డిఈ శ్రావణి,పబ్లిక్ హెల్త్,ప్రాపర్టీ టాక్స్ అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి త్వరలోనే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు



అనకాపల్లి, (ప్రజా సీమ)**మే 8)**: గ్రామాలలో మౌలికవసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే పీలా సత్యనారాయణ అన్నారు శుక్రవారం టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ సెల్ జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కరానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు . అర్హులైన పేదలందరికి త్వరలోనే పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తాం అన్నారు. అనారోగ్యానికి గురైన టీడీపీ శ్రేణులు నుండి సీఎం సహాయ నిది దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ నారా చంద్రబాబునాయుడు ,మంత్రివర్యులు నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో ప్రజలు వివిధ సమస్యలపై వ్రాత పూర్వకంగా ఆర్జీలు సమర్పించారు పలు గ్రామాలలో సామాజిక భవనాలను నిర్మించాలని వారిని కోరగా మాజీ మంత్రివర్యులు, శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో కృషి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా కశింకోట మండలం, చింతలపాలెం పంచాయతీలో రోడ్లు, కాలువల నిర్మాణం కోసం వినతిపత్రం అందజేశారు. నాయకులు వారి గ్రామాల సమస్యలను వారికీ వినతి రూపంలో అందజేశారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని మెట్టపాలెం గ్రామంలో సామాజిక భవనం నిర్మించాలని అర్జీ అందజేశారు. పలు గ్రామాలలో రోడ్లు,కాలువలు నిర్మించాలని కోరారు.అనకాపల్లి మండలంలో పలు గ్రామాలలో వాటర్ సమస్య పై, వాటర్ ట్యాంక్ సమస్యలపై పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా అనకాపల్లి మండలంలోని గ్రామాలలో హై మాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలనీ గ్రామ టీడీపీ నాయకులు కోరగా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.

పాస్ పుస్తకాల కోసం అనకాపల్లి మండలానికి చెందిన రైతులు వారికి పిర్యాదు చేయగా ఆయన వీ=ా గారితో మాట్లాడి వెంటనే పాస్ పుస్తకాలను మంజూరు చేయాలనీ కోరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ప్రజలకు సేవ చేయాలని సదుద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్ర బాబు నాయుడు గారు ఈ కార్యక్రమం ప్రవేశపెట్టారనిఈ సమస్యలన్నిటిని కంప్యూటర్లో పొందుపరిచి సంబంధిత అధికారులకు పంపి పరిష్కారం అయ్యే విధంగా తగు చర్యలు తీసుకుంటానని అన్నారు. అంతేకాకుండా౹ూ౹ూ×ణజూ గృహాలను అర్హులైన ప్రభుత్వానికి ఋణ కట్టిన లబ్దిదారులకు కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర గారు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు,పెద్ద ఎత్తున ప్రజలు, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# వేసవిలో కేడీసీసీ బ్యాంక్, ఆర్టీసీ ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం -బ్యాంకు ఏజిఎం మాటూరి శ్రీనివాస్

గుడివాడ , (ప్రజా సీమ) **మే 8)** : వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు కే డి సి సి బ్యాంక్, ఆర్టీసీ సంయుక్తంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయటం అభినందనీయమని కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఏజిఎం మాటూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఆర్టిసి సంయుక్త అధ్వర్యంలో స్థానిక ఏలూరురోడ్డులోని పాత గౌరీశంకర టాకీస్ వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని బ్యాంకు ఏజిఎం మాటూరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార బ్యాంకులు నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుని దాతలు ముందుకు రావాలన్నారు. వేసవికాలంలో పాదచారులకు, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరిన్ని మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే డి సి సి బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, ఆర్టిసి డి ఎం సునీల్ కుమార్, ఆర్టీసి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యం

## -పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి ఓ వి. రామారావు



గుడివాడ, (ప్రజా సీమ) : ఆరోగ్యవంతమైన సమాజంతోనే అభివృద్ధి సాధ్యమవు తుందని, పిల్లలు పెరిగి పెద్దవారైన తరువాత 12 రకాలు ప్రాణాంతకర వ్యాధుల నుండి రక్షణ పొందడానికి ముందుగానే 5 సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి.వో వి.రామారావు పేర్కొన్నారు. 13 వ వార్డు బాపూజీ నగర్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని 16 ,17వ వార్డు సచివాలయాలను 'విశ్వజనీన వ్యాధినిరోధిక టీకాలు' కార్యక్రమంనకు సంబంధించి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వి. రామరావు మాట్లాడుతూ హెచ్.పి.వి హ్యూమన్ పప్పిలోమ వైరస్ వ్యాక్సిన్ ను 14 సంవత్సరాలు దాటిన ఆడపిల్లలకు నిరంతరం బుధవారం ,శనివారం జరుగు వ్యాక్సినేషన్ ప్రోగ్రాంలో వేయడం జరుగుతుందని తెలిపారు.ఈ వ్యాక్సిన్ వలన భవిష్యత్తులో ఆడవారికి గర్భాశయపు ముఖద్వారా కేన్సర్ నుండి రక్షణ పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎన్.ఎమ్ లు, ఆశ కార్యకర్తలు,టీకా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆదాయ వంతంగా కొండ పొలం



అనకాపల్లి, (ప్రజా సీమ) **మే 8)**: ఆదాయ వంతంగా కొండ పొలం వ్యవసాయం చేయడం ఆనందంగా ఉంది అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం అన్నారు. శుక్రవారం ఉదయం అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం తామరాబు గ్రామం లో సనపల జగదీష్ , విష్ణు ప్రియ దంపతులకు చెందిన "సమతుల్య" అడవి వ్యవసాయాన్ని సందర్శించడం జరిగింది అన్నారు. అక్కడ ప్రకృతి ఆధారంగా కొండల్లో నుండి వస్తున్న జల వనరులను భూగర్భం లోనికి ఇంకే విధంగా చేస్తూ, అడవిని ఏ మాత్రం తొలగించ కుండా పంటలు పండించడం ఇక్కడ విశేషంగా ప్రతి ఒక్కరినీ ఆకర్షించే, స్పందింపచేసే అంశం అన్నారు. వర్షం నీటిని భూగర్భం లోనికి వెళ్ళె విధంగా వాలుకు అడ్డంగా కందకాలు తవ్వి, భూమి కోతను నివారిస్తూ పంటలు పండించడం విశేషం అన్నారు. ఇక్కడ పంటలు పండించే అడవి వ్యవసాయం తో తరతరాలకూ ఆదాయం లభిస్తుంది , శ్రామికులు ఎక్కువ మంది అవసరం ఉండదు అని వివరించారు. రసాయన ఎరువులు, రసాయన కలుపుతీత ముందులు, రసాయన క్రిమి సంహారకాలు వినియోగించకుండా పంటలు పండించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారపదార్థాలు ఇక్కడ లభ్యమవుతున్నాయన్నారు ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ తనూ, తన భార్య ఎన్విరాన్మెంటల్ సైన్స్ చదివుకున్నామన్నారు. ఒక సహజసిద్ధమైన వాతావరణం లో జీవించాలి అనె ఆలోచనతో ఈ విధంగా అడవి వ్యవసాయం చేయడం జరుగుతుంది అన్నారు. దీని ద్వారా చాలామంది యువతనూ, రైతులనూ ప్రభావితం చేసి సమస్త జీవరాశి మనుగడకు కృషి చేయాలని అనుకుంటున్నామన్నారు. ఈ కొండ పొలాన్ని గోవర్ధనపురం గోశాల ప్రతినిధి దొడ్డ మహేష్, మ్యాంగోమేన్ అప్పాజీ, ప్రకృతి వ్యవసాయదారులు నరేష్ తదితరులు సందర్శించారు.


# గోల్డెన్ అవర్‌లో స్పందిస్తే ప్రాణాపాయం నుంచి రక్షణ



అనకాపల్లి, **మే 8)** : రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం-రాహత్' (౹వీ-=ూనాూ) పథకం ఒక గొప్ప వరమని అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ గారు పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన మొదటి 60 నిమిషాలను (గోల్డెన్ అవర్) అత్యంత కీలకమైన సమయంగా ఎస్పీ అభివర్ణించారు. "ఈ సమయంలో బాధితుడికి సరైన వైద్యం అందితే ప్రాణాలు నిలిచే అవకాశం 90% ఎక్కువగా ఉంటుంది. ప్రమాదం జరిగిన వెంటనే 100 లేదా 112 నంబర్‌కు సమాచారం అందించాలి. అలాగే 108 అంబులెన్స్ ద్వారా బాధితులను తక్షణమే ఆసుపత్రికి తరలించాలి" అని ఆయన సూచించారు?ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాదానికిగురైన ఎవరైనా సరే (పాద చారులు, వాహనదారులు, లేదా విదేశీ యులు) గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు ఉచిత నగదు రహిత (ఝుంప్ట్రశ్రీవంం) చికిత్స పొందే అవకాశం ఉంది. ప్రమాదం జరిగిన రోజు నుండి వరుసగా ఏడు రోజుల పాటు ఎటువంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా వైద్య సేవలు అందుతాయి. ఈ ప్రయోజనాన్ని పొందాలంటే ప్రమాదం జరిగిన 24 గంటల లోపు బాధితుడిని ఆసుపత్రిలో చేర్చాల్సి ఉంటుంది. ముఖ్యంగా, రోడ్డు ప్రమాదాల్లో మరణాల రేటును తగ్గించాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకం, పేద-ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరికీ అత్యవసర సమయంలో ప్రాణరక్షణ కల్పిస్తుంది. ప్రమాద బాధితులను కాపాడే 'గుడ్ సమారిటన్ (రహ-వీర్)'లకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తోందని ఎస్పీ స్పష్టం చేశారులి బాధితులను సమయానికి ఆసుపత్రికి తరలించి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం రూ. 25,000/- నగదు బహుమతి అందజేస్తుంది.వేధింపులు ఉండవు:లి సాక్ష్యం చెప్పాలని ఒత్తిడి చేయడం లేదా పోలీసుల నుంచి ఎటువంటి ఇబ్బందులు ఉండవు సమాచారం అందిన 24 గంటల్లోనే పోలీసు శాఖ ప్రమాద ధృవీకరణ పూర్తి చేసి, వైద చేసి, వైద్య ఆరోగ్య మరియు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటుందిఒక ప్రాణాన్ని నిలబెట్టండి. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు భయం వీడి సహాయం చేయండి. పీఎం-రాహత్ పథకం పట్ల ప్రజలందరూ అవగాహన పెంచుకోవాలి.

## కొండాలమ్మ అమ్మవారి కృపతో గుడివాడ మరింత అభివృద్ధి చెందాలి

# -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





(ప్రజా సీమ) వేమవరం, గుడ్లవల్లేరు, మే 8: మహిమాన్వితమైన శ్రీ కొండలమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. అమ్మవారి కృపతో గుడివాడ మరింత అభివృద్ధి చెందాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు.

కృష్ణాజిల్లాలో ప్రసిద్ధిగాంచిన గుడ్లవల్లేరు మండలం వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన 14 షాపుల షాపింగ్ కాంప్లెక్స్ భవనాన్ని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.

ముందుగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే రాము శ్రీ కొండలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దివ్య అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా విరాజిల్లాలని ప్రార్థించారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనాలు అందించగా, ఆలయ సంప్రదాయం ప్రకారం దేవాదాయ శాఖ అధికారులు ప్రసాదాలతో ఘనంగా సత్కరించారు.

అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలన్నారు. అమ్మవారి సన్నిధిలో ఈ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ,ఇందులో దాతల భాగస్వామ్యం అభినందనీయమన్నారు. 14 దుకాణాల నిర్మాణానికి సహకరించిన దాతలందరికీ అమ్మవారి కృప ఎల్లప్పుడూ ఉంటుంది" అని అన్నారు.ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్డబ్ల్యుసి చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి,కొండలమ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ ఈడే మోహన్, దేవస్థానం ఈవో ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు సాయన పుష్పవతి ,వల్లభనేని రంగబాబు, కొడాలి రామరాజు, వీరమాచనేని శివప్రసాద్, వెనిగళ్ళ నాగేశ్వరరావు, మల్లీపెద్ది సుబ్రమణ్యం,ఈజ ఆంజనేయులు, పామర్తి సత్తిబాబు, గరికిపాటి బ్రదర్స్, పిచ్చేశ్వరరావు, పెన్నేరు రమేష్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తోట చిన్నారి, అడపా బాబి, చిట్టి బొమ్మ రాజు, తోట మల్లికార్జునరావు, నవాబు, రామారావు, కంచర్ల ప్రకాష్, బొల్లా శివ, సాయి, చిట్టిబాబు, ముద్రాల నరేష్, బాగోలు అనిల్,దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిక్కింలో నిర్వహించిన అడ్వెంచర్ క్యాంపు శిక్షణ శిబిరంలో అక్కినేని నాగేశ్వరరావు

## కళాశాల ఎన్.సి.సి. క్యాడెట్ కు ప్రథమ స్థానం



(ప్రజా సీమ) మే 8(గుడివాడ):స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఎన్.సి.సి. క్యాడేట్ శాయల రవి కిరణ్ 8 ఏప్రియల్ 2026 నుండి 05 మే 2026 వరకు జరిగిన అడ్వెంచర్ సిక్కిం క్యాంపులో తమ కళాశాల ఎన్.సి.సి. క్యాడెట్ పాల్గొని క్రాస్ కంట్రీ పరుగు పందెంలో మొదటి బహుమతి బంగారు పతకం రావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ తెలియజేసారు. ఈ శిక్షణా శిభిరంలో ట్రెకింగ్ రివర్ రాఫ్టింగ్, మౌంటెన్ బైకింగ్, పారాగ్లైడింగ్, క్యాంపింగ్ మరియు బోన్‌ఫైర్ 5 కె. రన్నింగ్ కాంపిటీషన్ మొదలైన వాటిలో శిక్షణలో పాల్గొన్నాడు. రివర్ క్రాసింగ్ లో ఒక వైపు నుండి మరొక వైపుకు తాడు సహాయంతో నదిని దాటడం మరియు ట్రెకింగ్ లో 4,600 మీటర్ ఎత్తైన పర్వతాన్ని అధిరోహించడం చాలా గొప్ప విషయమని కళాశాల పాలక వర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్ .కె. ప్రసాద్ మరియు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్. అప్పారావు అన్నారు. ఈ శిక్షణ శిబిరములో పాల్గొనడం అభినందనీయమని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఎన్.సి.సి. అధికారి లెఫ్ట్ నెంట్ ఎం.డి.సలీం క్యాడేట్ ను అభినందించారు.

## వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన కృష్ణ యాదవ సేవా సంఘం

(ప్రజా సీమ) మే 8(గుడివాడ): కృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కీ.శే. కాంపల్లి బ్రహ్మయ్య -- విజయలక్ష్మి మరియు కాంపల్లి రాంబాబు -- సరోజ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు స్థానిక ఏలూరు రోడ్‌లోని కర్ల వృద్ధాశ్రమం మరియు బేతవోలులోని శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా వృద్ధులకు భోజనాలు పంపిణీ చేసి, వారి ఆశీర్వాదాలు పొందారు. సమాజ సేవలో భాగంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బొప్పన సురేష్, బొగ్గరపు తిరుపతయ్య, జాజుల మునీంద్ర, దుర్గాప్రసాద్,





హర్ష యాదవ్, జాజుల తాతారావు, జోషిత్ తదితరులు పాల్గొన్నారు

## ధనం బోర్డు కాలనీ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) చైర్మన్ రాఘవేంద్ర



జగ్గయ్యపేట: మే 8 (ప్రజా సీమ): జగ్గయ్యపేట పట్టణ ప్రజల చిరకాల వాంఛలను నెరవేరుస్తూ, మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మరియు మున్సిపల్ చైర్మన్ శ్రీరంగాపురం రాఘవేంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక ధనం బోర్డు కాలనీ నందు గల సుబాబుల తోట వద్ద రూ. 16 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, రోడ్డు పటిష్టంగా ఉండాలని, వర్షపు నీరు నిలవకుండా డ్రైనేజీ వ్యవస్థను కూడా సమన్వయం చేయాలని సూచించారు. "ప్రజల పన్నుల రూపంలో వచ్చే ప్రతి పైసా సద్వినియోగం కావాలి, రోడ్డు నిర్మాణం ఖచ్చితత్వంతో ఉండాలి" అని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య గారు మరియు చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ధనం బోర్డు కాలనీలో సుబాబుల తోట ప్రాంత ప్రజలు గత కొంతకాలంగా సరైన రోడ్డు మార్గం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ ప్రాంతం బురదమయంగా మారి రాకపోకలు నరకప్రాయంగా మారేవి. ప్రజల కష్టాలను గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి నేడు రోడ్డు నిర్మాణం చేపట్టాం. ఈ 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న రోడ్డుతో స్థానికుల దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది" అని తెలిపారు. జగ్గయ్యపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే కాకుండా, ప్రతి గల్లీలోనూ సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులను కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామని వారు పేర్కొన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి పనులు సమాంతరంగా జరుగుతున్నాయని, రాబోయే రోజుల్లో పట్టణ ముఖచిత్రం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ,12 వ వార్డు కౌన్సిలర్ వేదిలాపురి అలేఖ్య సైదా, కౌన్సిలర్స్ నకిరకంటి వెంకట్ , పేరం సైదేశ్వరరావు మున్సిపల్ అధికారులు, పట్టణ ముఖ్య నాయకులు మరియు కాలనీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. తమ ప్రాంత సమస్యను గుర్తించి రోడ్డు మంజూరు చేసినందుకు స్థానికులు ఎమ్మెల్యే , చైర్మన్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పెనమలూరులో కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో

## చలివేంద్రాల ప్రారంభం



(ప్రజా సీమ)మే 8(పెనమలూరు): నియోజకవర్గ పరిధిలోని తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి గ్రామం మరియు ఉయ్యూరు టౌన్‌లలో కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, కేడీసీసీ బ్యాంక్ (కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ శ్రీ నెట్టెం రఘురాం ఆలోచనతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో బాటసారులు, కార్మికులు మరియు ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సామాజిక బాధ్యతతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కేడీసీసీ బ్యాంక్ అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమల ప్రభాకర్ రావు, పోరంకి సొసైటీ అధ్యక్షుడు మంచినేని పరమేష్, పెద్దపులిపాక సొసైటీ చైర్మన్ గుంటూరు విశ్వేశ్వ రరావు, చినఓగిరాల ప్రెసిడెంట్ పాలడుగు రామకృష్ణ, ఉయ్యూరు ప్రెసిడెంట్ కూనపరెడ్డి వాసు, గురజాడ ప్రెసిడెంట్ కొండేటి సత్యనారాయణ, పెదఓగిరాల ప్రెసిడెంట్ మున్నంగి శ్రీనివాసరెడ్డి, కేడీసీసీ బ్యాంక్ జీఎం రంగబాబు, ఏజీఎం బొడ్డు గణేష్ కుమార్, పటమట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ తలశిల కోటేశ్వరరావు, ఉయ్యూరు బ్రాంచ్ చీఫ్ మేనేజర్ శ్రీమతి ముసునూరు సౌమ్య, బ్యాంకు సిబ్బంది, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

# పక్కా కొలతలతో ఉపాధి పనుల షురూ





(ప్రజా సీమ)మే 8,గుడ్లవల్లేరు: పక్కా కొలతలతో ఉపాధి పనులను నిర్వహించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండలంలోని చంద్రాల గ్రామంలో జాతీయ ఉపాధి హామి పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. పనుల నిర్వహణా విధానంతో పాటు కొలతలను తీసుకుని ఎవరి లెక్కకు వారికీ సరిపడా ఉన్నావా? లేదా అని కార్యదర్శి సుధారాణిని అడిగి తెలుసుకున్నారు. డోర్ టూ డోర్ కార్యక్రమంలో చెత్త సేకరణ చేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. తదనంతరం మంచినీటి ట్యాంకులను గమనించి క్లోరినేషన్ వాడే విధానంలో తగు జాగ్రత్తలతో వినియోగించాలని ఆదేశించారు. అలాగే డోకిపర్రులో సెక్రెటరియేట్స్ 1--2లను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ప్రజలకు సేవలు అందించే విషయంలో ప్రతి ఉద్యోగి కూడా జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి డి.ఫణిదీప్, ఉద్యోగ సిబ్బంది ఉన్నారు.

# విద్య పరిశోధనల్లో విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి డిజిటల్ లైబ్రరీ ఎంతగానో దోహదపడుతుంది

## ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు




తాడేపల్లిగూడెం.మే08,(ప్రజా సీమ) :విద్యార్థులను విద్య, పరిశోధనల్లో విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి డిజిటల్ లైబ్రరీ ఎంతగానో దోహదపడుతుందని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని గ్రంథాలయ చైర్మన్ ఆచార్యులు కార్తికేయ శర్మ ఆధ్వర్యంలో ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో ఎక్కడైనా కూర్చుని డిజిటల్ కంటెంట్ని పొందే విధంగా లాప్టాప్లో కూడిన అధునాతన డిజిటల్ లైబ్రరీని , రెండు డిస్కషన్ రూములను, శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ అరచేతిలో విజ్ఞానాన్ని అందించే ఆన్లైన్ వేదిక డిజిటల్ లైబ్రరీ అని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారికోసం వేలాది పుస్తకాలను అందుబాటులో ఉంచామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మనకు తెలియని ఎన్నో కొత్త విషయాలను పుస్తకాల్లో శోధించి తెలుసుకునేందుకు డిజిటల్ లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. డిజిటల్ లైబ్రరీలో పాఠ్య పుస్తకాలు, పరిశోధనా పత్రాలు, ప్రశ్నపత్రాలు వంటివి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వినూత్న ఆలోచనలను ఒకరికొకరు పంచుకునేందుకు, ప్రాజెక్టుకు సంబంధించిన విషయాలను చర్చించుకోవడానికి డిస్కషన్ రూములు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ జీబి వీరేష్ కుమార్, డాక్టర్ హిమబిందు, ఆచార్యులు డాక్టర్ టి.రమేష్, డాక్టర్ కిరణ్ తీపర్తి, డాక్టర్ అమరేందర్ రెడ్డి డాక్టర్ సుదర్శన్ ద్రవ, డాక్టర్ రాముడు, డాక్టర్ రాజేశ్వర రెడ్డి, డాక్టర్ జయంతి ప్రత్యూష, అసిస్టెంట్ లైబ్రరీయన్ కమల మహంతి, సూపరింటెండెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మునునూరి నాగేశ్వరరావుకు మాజీ ఎంపీ కోటగిరి పరామర్శ




ఏలూరు,(ప్రజా సీమ) : అనారోగ్యంతో బాధపడుతున్న మునునూరి నాగేశ్వరరావును గురువారం ఏలూరు మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్ పరామర్శించారు. త్వరితగటిన సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. మండల గ్రామ నాయకులు ఉన్నారు.

# దివ్యాంగుల పిల్లలు గుర్తింపు పై అవగాహన కార్యక్రమం




తాడేపల్లిగూడెం,మే8, (ప్రజా సీమ) : నవాబు పాలెం అంగనవాడి సెంటర్ నందు అంగనవాడి సూపర్వైజర్ శ్రీమతి శ్రీదేవి దివ్యాంగుల పిల్లల గురించి అవగాహన కల్పించి మాట్లాడుతూ ప్రభుత్వం బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న దివ్యాంగుల పిల్లలను మనలో ఒకరు గా భావించి నార్మల్ పిల్లతో సమానంగా గౌరవించి ప్రోత్సహించాలని ప్రభుత్వం దివ్యాంగుల పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలని అంగనవా టీచర్స్ ప్రతి అంగన్వాడి పరిధిలో ఉన్న దివ్యాంగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో పేర్లు నమోదు చేయించి సమగ్ర శిక్ష ద్వారా భవిత కేంద్రాలలో దివ్యాంగుల పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు సద్వినియోగం చేసుకోవాలి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు ఎస్కే బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల పిల్లలకు కల్పిస్తున్న సదుపాయాలు 21 రకాల వైకల్యాలు గుర్తించు కరపత్రాలు అందజేసి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలకు పరీక్షల్లోనూ ఉద్యోగాలలో అనేక రాయితీలు కల్పించిందని దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు పిల్లల ప్రోత్సహించి వారిలో ఆత్మ ధైర్యాన్ని నింపి చదివించాలని కల్మషం లేని చిన్నారుల జీవితాల్లో వెలుగు నింపే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నినాదాలు దివ్యాంగుల పిల్లలను గుర్తిద్దాం ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం నినాదాలు చేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ =. తులసి కోమలి ఆరోగ్య కార్యకర్త పోసి రత్నం, ఆశ వర్కర్, దేవి, అంబిక, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# గండి పోచమ్మ అమ్మవారి 12వ వార్షిక జాతర మహోత్సవం





వీరవాసరం,(ప్రజా సీమ) మే 8: కోరిన కోరికలు తీర్చి కల్ప వృక్షంలా ఉన్నా వీరవాసరం రైల్వే గేటు దగ్గర వేంచేయుచున్న గండి పోచమ్మ అమ్మవారి 12వ వార్షికోత్సవం భాగంగా శుక్రవారం అమ్మవారి గుడి దగ్గర ఆడవాళ్లకు పసుపు కుంకుమ మరియు జాకెట్లు పంచిపెట్టడం జరిగింది అలాగే అఖండ అన్న సమారాధన జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనడం జరిగింది

# మహానాడును విజయవంతం చేసేందుకు పార్టీశ్రేణులు సిద్ధంగా ఉండాలి

## తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి)



తాడేపల్లిగూడెం ,0 మే 8 (ప్రజా సీమ) : ఈ నెల 27, 28, 29 తేదీల్లో నెల్లూరులో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీశ్రేణులు సిద్ధంగా ఉండాలని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డ్ చైర్మన్ వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) పిలుపునిచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక తెదేపా కార్యాలయంలో గ్రీవెన్స్ -- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు, ఫిర్యాదులు, అభ్యర్థనలను స్వీకరించారు. ఈ సందర్భంగా వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా సేకరించిన ప్రతి సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. వితంతు పింఛన్లను జూన్ నెలలో ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారని తెలిపారు. అనంతరం వికలాంగ, వృద్ధాప్య పింఛన్లను కూడా ఇచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. భారతదేశంలో రూ 4 వేలు పింఛన్ ఇచ్చే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని తెలిపారు. హర్యానాలో రూ 2300, తెలంగాణాలో రూ 2100, మిగిలిన రాష్ట్రాల్లో అంతకంటే తక్కువే ఇస్తున్నారని చెప్పారు. పింఛన్లను పెంచి ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని తెలిపారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపిస్తున్న తీరు అద్భుతమని ప్రశంసించారు. తెదేపా ఆషాకిరణం, భవిష్యత్తు నాయకుడు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ కృషితో రాష్ట్రానికి బుల్లెట్ కంపెనీని తీసుకొచ్చారని చెప్పారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసి, ఆయా జిల్లాల అభివృద్ధికి ముందుకెళుతుండటం శుభపరిణామమని పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారితమైన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో కూడా పరిశ్రమలను ఏర్పాటు చేస్తే ఎంతోమంది యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశాలున్నాయని, ఆ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన చేయాలని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. మహానాడు తరహాలోనే జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మినీ మహానాడు జరుపుకుంటామని తెలిపారు. జిల్లాకు సంబంధించిన మినీ మహానాడును ఈ సంవత్సరం జిల్లాకు నడిబొడ్డునున్న తాడేపల్లిగూడెంలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెదేపా జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు తెలియజేశారని అన్నారు. తెదేపా నాయకులతో చర్చించి తాడేపల్లిగూడెంలో ఏర్పాటుచేయనున్న జిల్లా మినీ మహానాడు తేదీ ఖరారు అవ్వగానే పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, కిలపర్తి వెంకట్రావు, గురుజు సూరిబాబు, శనగన శ్రీనివాస్ గౌడ్, పుట్టూరి రాంబాబు, మిద్దె కనకారావు తదితరులు పాల్గొన్నారు.

# పంపులచెరువును సందర్శించిన మున్సిపల్ కమిషనర్ యేసుబాబు



తాడేపల్లిగూడెం,(ప్రజా సీమ): పట్టణానికి ప్రధాన నీటి వనరు అయిన పంపుల చెరువును మున్సిపల్ కమిషనర్ యేసుబాబు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, డి.ఈ, ఏ.ఈ లు శుక్రవారం సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ పంపుల చెరువులో ప్రస్తుతం పుష్కలంగా నీటి నిల్వలు ఉన్నాయన్నారు. పట్టణంలో ఎక్కడా నీటి కొరత లేదని తెలిపారు . ప్రజలకు నీటి సరఫరా పూర్తి స్థాయిలో ఉందన్నారు. వేసవి కాలం దృష్ట్యా ప్రజలందరూ నీటిని అత్యంత పొదుపుగా, బాధ్యతాయుతంగా వాడుకోవాలని, నీటిని వృథా చేయవద్దని విజ్ఞప్తి చేశారు. నీటి కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో, ప్రజల్లో వస్తున్న పుకార్లను నమ్మవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. నీటి సరఫరాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే మున్సిపల్ వాటర్ వర్క్స్ విభాగానికి తెలియజేయాలని కోరారు.

# కొప్పాక కోట్నీస్ ‌డ జవహర్ లకు మాతృవియోగం




తాళ్లపూడి,(ప్రజా సీమ) : తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామంలో మాజీ ఎమ్.పీ.పీ టీడీపీ నాయకులు కొప్పాక కోట్నీస్ తల్లి కొప్పాక కృపమ్మ మృతి చెందారు. గత కొద్ది రోజులుగా ఆమె ఆరోగ్యం బాలేక తీవ్రమైన బాధలను ఎదుర్కొందని తెలుపుటకు చింతిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘకాపరి సుధీర్ బాబు, గ్రామ పెద్దలు కొప్పాక అబ్బులు, దున్నా దుర్గారావు, కొల్లి దుర్గారావు,జె. ప్రమోద్ కుమార్, పసలపూడి పుష్పరాజు, ఆశీర్వాదం, బొట్టా భాస్కర్ రావు, ముప్పిడి రాజు, మనెల్లి శ్రీను, రామకృష్ణ, వెంకట రమణ, తెలియజేసారు.

# వైద్య సేవలకై ఆర్థిక సహాయం అంధ చేత



తాళ్లపూడి,(ప్రజా సీమ) :-అనారోగ్యంతో బాధ పడుతున్న ఓ పేద వ్యక్తికి వైద్య సేవలకై రావెల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందించారు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజక వర్గం మలకపల్లి గ్రామానికి చెందిన కొప్పాక నాని అనే వ్యక్తి కూలిపని చేసుకుని జీవిస్తుంటాడు. వివాహం అయిన తరువాత అనుకోకుండా అతని ఒంటినిండా పుండ్లు పడటం మొదలై ఇబ్బంది పడ్డాడు. వైద్యం చేసుకుంటున్నా నయం కాక పోగా ఉండేకొద్దీ ఆరోగ్యం క్షీణించి, నడవలేని పరిస్థితికి వచ్చి మంచానికే పరిమిత మవ్వగా, భార్య సైతం దూరంగా వెళ్ళిపోయి,

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma